అచ్చంపేటలో ఓటుహక్కును వినియోగించుకున్న గువ్వల

ఓటు వజ్రాయుధం : గువ్వల

అచ్చంపేట టౌన్, మే 13 : ఓటు వజ్రాయుధం లాంటిదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం ఆయన అచ్చంపేట పట్టణంలో తన ఓటు హక్కును వినియోగించుకొన్నారు.

నేరళ్లపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి దంపతులు

రేవంత్‌ది ఫ్లాప్ షో : మర్రి జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట, మే 13 : సీఎం రేవంత్ సినిమా ఫ్లాప్‌షో అని అది బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిందని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల్లో సొంత గ్రామమైన నేరళ్లపల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు పౌరుడి ప్రథమ బాధ్యత : బీరం

కొల్లాపూర్ రూరల్, మే 13 : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ ఓటు వేయాలని, ఓటు పౌరుడి ప్రథమ బాధ్యతని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన సతీమణి బీరం విజయమ్మతో కలిసి స్కాలర్స్ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కొల్లాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం దంపతులు

పోలింగ్ ప్రశాంతం

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో నియోజకవర్గంలో 69.01 శాతం
- గతానికన్నా పెరిగిన ఓటింగ్ శాతం
- రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మే 13: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓ టింగ్ ప్రక్రియ నిర్ణీత సమయానికి ప్రారంభమైందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలో సంఘమిత్ర పాఠశాలలోని 115 పో లింగ్ కేంద్రానికి తన సతీమణి మహేశ్వరితో చేరుకున్న కలెక్టర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాగర్‌కర్నూల్, మే 13: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లోని 2,057 పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ పూర్తయ్యే సమయానికి 69.01 శాతం ఓట్లు పోలైనట్లు రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అలంపూర్, గద్వాల, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి, అచ్చంపేట, కల్వకుర్తి పరిధిలో గతం కంటే ఈసారి ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 62.33 శాతం పోలింగ్ నమోదు కాగా ఈసారి 69.01 శాతానికి పెరిగిందన్నారు. పోలింగ్ సరళిని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్ సీతారామారావు పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఆయా కేంద్రాల నుంచి సిబ్బంది రాత్రి వరకు నెల్లికొండ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌లో ఎన్నికల సామాగ్రిని అప్పగించగా అధికారులు ఈవీఎంలను అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్ర పరిచారు. పోలింగ్ సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ప్రజలు, భాగస్వాములైన అధికారులను రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ అభినందించారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి తూడుకుర్తి గ్రామంలో, అదేవిధంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డి దంపతులు సంజయ్‌నగర్ కాలనీలోని 118 బూత్‌లో ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా కలెక్టర్ ఉదయ్‌కుమార్ దంపతులు సంఘమిత్ర పాఠశాలలోని 115వ కేంద్రంలో ఓటు వేశారు. ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తెలకపల్లి మండలం గౌరారంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో తనతల్లి, కుమారుడితో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. పట్టణానికి చెందిన శతాధిక వృద్ధురాలు కమలమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కల్వకుర్తి 72.51 శాతం

కలకుర్తి/కల్వకుర్తి రూరల్,మే13 ః కల్వకుర్తి నియోజకవర్గం లో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. లోక్ సభ పార్లమెంట్ ఎన్నికలలో సాయంత్రం ఆరు గంటల వరకు శాతం నమోదైనట్లు కల్వకుర్తి ఆర్డీఓ, ఏఆర్ఓ శ్రీను తెలిపారు.నియోజకవర్గంలోని ఏడు మండలాలలో 2,44,405 ఓటర్లు ఉం డగా ఈ ఎన్నికలలోమంది ఓటర్లు తమ ఓటు హ క్కును వినియోగించుకున్నారు. ఎలాంటి ఘర్షణలు, అల్లర్లు చోటుచేసుకోకుండా డీఎస్పీ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. గతసారి కన్నా ఈసారి పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పట్టణం లో జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, మాజీమంత్రి చిత్తరంజన్‌దాస్ పట్టణంలో తమఓటును వినియోగించుకున్నారు. అదేవిధంగా గుండూరు గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్, స్వతంత్ర అభ్యర్థి నాగరాజు ఎల్లికల్‌లో తమఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తనసొంత గ్రామం కడ్తాల మండలం చల్లంపల్లిలో, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లో, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం దంపతులు తమఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా 6 గంటల వరకు 73.51 శాతం నమోదైంది.

వెల్దండలో పోలింగ్ ప్రశాంతం..

వెల్దండ మే 13 : మండలంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఎటువంటి అవాంచనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. వెల్దండలో పోలింగ్ సరళిని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించగా, రాఘాయిపల్లిలో పోలింగ్ బూత్‌ను కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి, డీసీసీ ఉపాధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. రాఘాయిపల్లి , చౌదర్‌పల్లి, చెర్కూర్, వెల్దండ తదితర గ్రామాల్లో గోళి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ విజితారెడ్డి, జిల్లా నాయకుడు ఆనంద్‌రెడ్డి పరిశీలించారు. వెల్దండలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, మే 13: మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 64 కేంద్రాల్లో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ఎస్సై నాగశేఖర్‌రెడ్డి స్థానిక పోలీసులు బందోబస్తు చేపట్టారు. తాసీల్దార్ శ్రీరాములు మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి మండల కేంద్రంతో పాటు మహదేవునిపేట, శాయిన్‌పల్లిలో పోలింగ్ సరళిని పరిశీలించారు.

అచ్చంపేట నియోజకవర్గంలో..

అచ్చంపేట,అచ్చంపేట రూరల్, మే 13 : నియోజకవర్గంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 2,47,724ఓటర్లు ఉండగా సాయంత్రం 5గంటల వరకు 62.70శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి మాధవి తెలిపారు. బల్మూర్ మండలం మైలారం గుట్టను మైనింగ్ తవ్వకాలకు అప్పగించడాన్ని నిరసిస్తూ గ్రామస్తులు ఓటింగ్‌ను బహిష్కరించారు. అయితే ఆరుగురు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు.బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎంపీ రాములు ఆయా మండలాలకు వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించారు.మండలంలోని 38గ్రామ పంచాయతీల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. అచ్చంపేట సీఐ రవీందర్ పర్యవేక్షణలో ఎస్సై రాములు, సిద్దాపూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ గ్రామాల్లో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా కేంద్ర, రాష్ట్ర బలగాలతో బందోబస్తు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు ఓటు హక్కును వినియోగించుకోవడానికి చేరుకున్న ఓటర్లు తమకు చార్జీ డబ్బులు ఇవ్వాలని కాంగ్రెస్, బీజేపీ గ్రామ స్థాయి నాయకులను నిలదీశారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఫీవర్ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ సొంతూరు అచ్చంపేటలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అమ్రాబాద్, పదర మండలాల్లో..

అమ్రాబాద్, మే 13: అమ్రాబాద్, పదర మండలాల్లో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉమ్మడి మండలాల్లోని చెంచు పెంటల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో చెంచులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తనస్వగ్రామమైన ఎల్మపల్లిలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. 6 గంటల వరకు ఉమ్మడి మండలాల్లో 70శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సీఐ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

ఉప్పునుంతల మండలంలో..

ఉప్పునుంతల, మే13: మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మామిళ్లపల్లి, పెనిమిళ్ల, వెల్టూర్, తిర్మలాపూర్‌లో ఈవీఎం మొరాయించడంతో అధికారులు వెంటనే కొత్తవి ఏర్పాటు చేశారు. వలస ఓటర్లు ఆసక్తి చూపకపోవడంతో ఓటింగ్ శాతం తగ్గింది. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు వెల్టూర్ గ్రామాల్లోని ఓటింగ్ సరళిని పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

నాగర్‌కర్నూల్, మే 13 : నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, తెలకపల్లి, నాగనూలు, గుడిపల్లి, తాడూరు, బిజినేపల్లి, పాలెం, దేశిటిక్యాల, ఉయ్యాలవాడ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

చారకొండలో 69.37పోలింగ్

చారకొండ, మే 13 : మండలంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 21 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం ఓట్లు 20,709 గాను 14366 ఓట్లు పోలింగ్ అయినట్లు తాసిల్దార్ ప్రమీల పేర్కొన్నారు. మండలంలో 69.37 శాతం పోలింగ్ అయ్యాయి. ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో అదేవిధంగా పోలింగ్ సరళిని ఎమ్మెల్యే వంశీకృష్ణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, జెడ్పీవైస్ చైర్మన్ బాలాజీసింగ్ పరిశీలించారు.

తిమ్మాజిపేటలో 74.14 శాతం..

తిమ్మాజిపేట, మే 13 : మండలంలో 75.26 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఒకటి రెండు ఘటనలు మినహా ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని మొత్తం 38 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 32, 421 ఓటర్లకు గాను 24,038 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సొంత గ్రామం నేరళ్లపల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అప్పాజిపల్లిలో 104 ఏండ్ల వృద్ధుడు అప్పలమల్లయ్య ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి ఓటింగ్ సరలిని పరిశీలించారు.

తాడూరు మండలంలో..

తాడూరు, మే 13: మండలంలో 24 గ్రామాల్లో మొత్తం 37 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా పోలింగ్ కొనసాగింది. మండల కేంద్రంలోని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సందర్శించి బందోబస్తును పర్యవేక్షించారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మండలంలోని ఇంద్రకల్, తాడూరు, సిర్సవాడ, ఐతోల్, పాపగల్ తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి తాడూరులో పోలింగ్ బూత్‌లను సందర్శించారు.

లింగాల మండలంలో...

లింగాల, మే 13 : మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింగింది. మండల వ్యాప్తంగా 30,904 మంది ఓటర్లు ఉండడగా 60శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా గ్రామాలను మాజీ ఎ మ్మెల్యే గువ్వల బాలరాజు , బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ పోలింగ్ సరళిని పరిశీలించారు.

బల్మూరు మండలంలో..

బల్మూరు, మే 13 : మండలంలో పార్లమెంట్ ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగింది. మొత్తం 41పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మైలారంలో 783 మంది ఉండగా కేవలం 6మంది ఓటు వేశారు. తుమ్మెన్‌పేటలో 120ఏండ్ల బతికే ఎత్తయ్య ఆయన కుమారుడు 80ఏండ్ల చిన్నయ్యతో కలిసివచ్చి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఊర్కొండ మండలంలో

ఊర్కొండ,మే 13: మండలంలోని 22 పొలింగ్ బూత్‌లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కాకుండా ప్రశాంతంగా జరిగాయని ఎన్నికల అధికారి తెలిపారు. రాంరెడ్డిపల్లిలో ఎన్నికలు ప్రానంభం కాగానే ఈవీఎం కేబుల్ కట్ కావడంతో కాసేపు పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమాయ్యయని ఎంపీవో వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలో 81.31/శాతం పోలింగ్ పొలైనట్లు తెలిపారు. మెత్తం ఓట్లు 22 బూత్‌లకు 17,643గానూ పోలైన ఓట్లు, 14,345 పోలైనట్లు అధికారులు వివరించారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన ఆర్ఎస్పీ

పెంటవెల్లి, మే 13: మండల కేంద్రంలోని 7వ నెంబర్ పోలింగ్ బూత్‌ను బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, గోవు రాజు, జమ్మయ్య, సుమన్‌గౌడ్, గౌస్, డబ్బ వెంకటస్వామి, కృపావరం పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మే 13: మండలంలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. మండలంలోని మొత్తం 57 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు. పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి శిరీష(బర్రెలక్క) సొంతూరు పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకుంది.

నాగర్‌కర్నూల్‌లో బారులు తీరిన ఓటర్లు

వంగూరులో 72.86 శాతం

వంగూరు, మే 13: మండలంలో 72.86 శాతం ఓట్లు పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారి కిరణ్మయి తెలిపారు. మండలంలో 33167ఓట్లు ఉండగా 24107 ఓట్లుపోలింగ్ అయాయ్యి. మండలంలో వివిధ గ్రామాల్లో 51 పోలింగ్ కేంద్రాల్లో 204 మంది ఉద్యోగులు విధులు నిర్వహించారు. కొండారెడ్డిపల్లిలో సీఎం సోదరులు కృష్ణారెడ్డి, జలాల్‌రెడ్డి ఓటుహక్కు వినియోగించుకున్నారు.

చల్లంపల్లిలో సిరా చూపుతున్న జైపాల్‌యాదవ్

పెంట్లవెల్లిలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ప్రవీణ్‌కుమార్

నాగర్‌కర్నూల్‌లో తూడుకుర్తిలో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి..

ఖానాపూర్‌లో ఎమ్మెల్యే కశిరెడ్డి దంపతులు..


నాగర్‌కర్నూల్‌లో మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి దంపతులు


కల్వకుర్తిలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం కుటుంబం ..

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న కుటుంబం

సిరా చూపిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్ దంపతులు

వెల్దండలో ఓటు వినియోగించుకున్న గోళిశ్రీనివాస్‌రెడ్డి


ఊర్కొండ జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి..

నాగర్‌కర్నూల్‌లోఈవీఎంలతో అధికారులు ...

దేశిటిక్యాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

వృద్ధులకు రవాణా సౌకర్యం

కొల్లాపూర్ రూరల్, మే 13: సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల అధికారులు వృద్ధులు ఓటు వేసేందుకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. కాగా చాలా మందికి అవగాహన లేకపోవడంతో రాజకీయ పార్టీ నాయకులు ఏర్పాటు చేసే వాహనాల కోసం ఎదురు చూస్తున్నారని విషయం తెలుసుకున్న కు డికిళ్ల అంగన్‌వాడీ టీచర్లు దగ్గరుండి వృద్ధులను ఆటోల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

హై వోల్టేజీతో కాలిన గృహోపకరణాలు

కోడేరు, మే 13: మండలంలోని జనుంపల్లి గ్రామంలో హైవోల్టేజీతో గృహోపకరణాలు కాలిన ఘటన చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా హైవోల్టేజీ రావటంతో గ్రామంలోని 60 శాతం ఇండ్లలో ఉన్న ఫ్లాన్లు, కూలర్లు, ఏసీలు, ఫ్రీజ్‌లు కాలిపోయినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్లే హైవోల్టేజీ సరఫరా అయ్యిందని దీంతో తాము తీవ్రంగా నష్టపోయామన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు, గ్రామస్తులు కోరారు.

కుక్క దాడిలో పది మందికి గాయాలు

గాయపడిన మహిళ

కోడేరు, మే 13: పిచ్చి కుక్క దాడిలో పది మందికి గాయాలైన ఘటన మండలంలోని నర్సాయపల్లిలో సోమవారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన నాగేంద్రమ్మ, తాళ్ల చంద్రమ్మ, చిట్టెమ్మ, ఏదుట్లలక్ష్మి, కృష్ణతో పాటు మరోఐదుగురు కలిసి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు వేయడానికి వెళ్తుండగా పిచ్చి కుక్క ఒక్కసారిగా వారిపై దాడి చేసి గాయపరిచింది. వెంటనే చికిత్స నిమిత్తం కొల్లాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గ్రామంలో కుక్కల సైరవిహారం అధికమైందని వాటిని నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మాతృ భూమిపై మమకారం..

ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్నారై

అచ్చంపేటరూరల్, మే13: మాతృభూమిపై మమకారంతో రూ. లక్షలు వెచ్చించి, వేల కిలోమీటర్లు ప్రయాణించి ఓ ఎన్నారై తన స్వగ్రామంలో ఓటుహక్కు వినియోగించుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లికి చెందిన బొజ్జ అమరేందర్‌రెడ్డి అమెరికాలో స్థిరపడ్డాడు. సోమవారం ఓటు వేయడానికి రూ.లక్షలు ఖర్చుచేసి స్వగ్రామానికి వచ్చి ఓటుహక్కు వినియోగించుకొని అందరికి ఆదర్శంగా నిలిచారు.

కాంగ్రెస్‌కు ఓట్లు వేయలేదని కరెంట్ తీశారు

కొల్లాపూర్ రూరల్, మే 13: కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడం లేదని కొల్లాపూర్ మండలం అమరగిరి చెంచుగుడెనికి గత నాలుగు రోజుల నుంచి కరెంట్ తీసి చెంచులను ఇబ్బందులకు గురి చేశారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఆరోపించారు. సోమవారం ఆయన చెంచుగుడెంను సందర్శించి మాటాడుతూ అధికార పార్టీ నేతలు అటవీ మృగాలు, తేళ్లు, పాములతో చెంచులకు ప్రాణాపాయం తలపెట్టేందుకు చెంచు కా లనీలో కరెంటు తీశారన్నారు. చెంచు లు ఓట్లువేయకుండా నిరసన తెలిపారు. చెంచులపై రాజకీయ కక్షసాధింపు మానుకోవాలని డిమాండ్ చేశా రు. ఆయనవెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.